




''పల్లవి''

ఉలిక్కిపడ్డ హృదయం అంత లోనే పులకింతలు కలిగించగా అనుకున్నాడు కైలాష్. స్వప్నమా? సత్యమా? అనే సందేహం వీడలేద తడ్ని. అంతలోనే మళ్ళీ వీణా స్వరం లాంటి పలుకులు అతడి చెవులకు సోకాయి.

''ఏంటి నన్ను గుర్తుపట్టలేదా కైలాష్!'' అంది అతడు బిక్కమొహం వేసుకుని చూస్తూండ డంతో.

ఆ మాట వినగానే వాస్తవానికొచ్చి ''నిన్ను గుర్తుపట్టలేకపోవడమేమిటి పల్లవీ! ఎందుకలా అనుకున్నావ్?'' అన్నాడు కంపన స్వరంతోనే. అస లామె నాతణంలో అనుకోకుండా చూడడంతో ఆనందంగానూ, ఆశ్చర్యంగానూ వుందతడికి. ఆ మాటకామె పెదవులు విడీవిడనట్లు చిరునవ్వు నవ్వింది.

'అదే నవ్వు..అదే సమ్మోహనరూపం..అదే బుగ్గమీద సొట్ట..అదే..అదే..' ఏ మార్పూ లేని ఆమె అందాల మోమును పరవశంగా చూస్తూ అనుకున్నాడు కైలాష్. అంతలోనే తేరుకుని

**ఎ. శ్రీనివాసరావు**

''నువ్వేంటి ఇక్కడున్నావ్? నువ్వు కూడా సెమినార్కొచ్చావా?'' అడిగాడు పల్లవిని కైలాష్.

''నేనీవూర్లోనే వుంటున్నాను. మా ఇన్స్టిట్యూట్లోనే సెమినార్. నేను కూడా పాల్గొంటున్నాన్లే. అదృష్టంగాని చాలా రోజులకి కలిసావు. ఏం చేస్తున్నావు? ఎక్కడుంటున్నావు? రా..అలా కూర్చుని మాట్లాడుకుందాం'' అంటూ లాన్ వైపు అడుగేసింది.

'మల్లెతీగ నడిచిందంటే కల్లమాట అనుకున్నాను. నీవు నడిచి వస్తూవుంటే నిజమేననుకున్నాను' ఏదో పాటలో చరణం గుర్తొచ్చింది ఆమె నడుస్తూంటే. ''అవున్లే నాలాంటి సామాన్యుడి హృదయానికే అంత స్పందన కల్గించిందే ఆమె నడక. మరి ఆ కవిగారి హృదయానికి ఏ వయ్యారి నడక ప్రేరణనిచ్చిందో..'' అంటూ ఆమె వెనకే నడిచాడు.

రంగురంగుల పూలమొక్కల బోర్డర్ మధ్య దట్టంగా పెరిగిన లాన్. అన్ని మొక్కలకీ రంగురంగుల పూలు. వాటిని పలకరించే సీతాకోక చిలకలు. లానంతా పచ్చదనం. తాకితే మెత్తదనం. ముట్టుకుంటే మాసిపోతుందేమోననిపించే ఆ పచ్చికమీద, తాకితే కందిపోతుందేమోనన్పించే సుకుమారి పల్లవి. అంత అందమైన సమాగమం ఏ జన్మ తపఃఫలమో' అనుకుంటూ ఆమె ఎదురుగా కైలాష్.

''ఈ మూడు రోజులూ వుంటున్నావా?'' అడిగింది.

''ఎందుకలా అడిగావ్?'' జవాబుగా ప్రశ్నని సంధించాడు.

''ఏం లేదు! కొందరు ఇలాంటి వాటికి మొక్కుబడిగా అటెండయి ఒకరోజుండి వెళ్ళిపోతారు కదా! అలాటివారికి ఇలాంటి వాటి ఉపయోగాలు అక్కర్లేదు. అలాగే నువ్వు కూడా వెళ్ళిపోతావేమోననిపించి అడిగాను'' అంది. ఆమె మాటవల్ల ఆమె సిన్సియారిటీ, స్ట్రిక్ట్ మెంటాలిటీ ఏమాత్రం మారలేదనిపించింది కైలాష్కి.

''మూడు జిల్లాలు దాటి ఇలాటి మంచి కార్యక్రమానికి వచ్చాను కదా? పూర్తికాకుండా ఎలా వెళ్ళిపోతాను'' అన్నాడు.

''హోటల్లో దిగావా?'' అడిగింది పల్లవి.

ఔనన్నాడు కైలాష్.

''తెలీనపుడెలాగూ లేదు. తెలిసిన దాన్నాను కదా! ఈ మూడు రోజులూ బయటెందుకు? మా యింటికొచ్చెయ్!'' అంది పల్లవి

''నువ్వు పిలిస్తే రాకపోవడమేంటిగాని, ఇప

నాకు ఊర్లో చాలా పనుంది. మా కొలీగ్ ఒక పని అప్పగించాడు. అందుకని రేపొస్తాన్లే..'' అన్నాడు.

''నీ యిష్టం. యూ ఆర్ ఆల్వేస్ వెల్కం. యు మే కం ఎట్ ఎనీ టైం. వస్తాను'' అంది పల్లవి ముందుకడుగేస్తూ. అలా వెళ్ళిపోతున్న ఆమెనలాగే చూస్తూండిపోయాడు కైలాష్.

ఆమె వెళ్ళిపోయాక మనసంతా ఏదో కోల్పోయినట్లయింది. 'తనకా అర్జంటు పని తన కొలీగ్ అప్పగించి వుండకపోతే ఈపాటికి పల్లవి పక్కన ఆటోలో, ఆమె ఒంటికి తన ఒళ్ళు తాకుతూ ఆటో కుదుపులకి అల్లనల్లన రాసుకుంటూ, గతుకులు వచ్చినప్పుడు ఎగసి ఎగసిపడే యద అందాలు చూస్తూ ఆమె ఇంటికి చేరేవాడు. ఆమె ఒంటరిగా వుందని తనకి తెలుసు. అంతేకాదు ఆమె అందాలు అరవిరిసిన తొలిదినాల్లో వాటిని లేలేతగా ఆస్వాదించినవాడు తనే. వాటికి అలవాటుపడిన ప్రాణం. ఇప్పుడు పరిణతి చెందిన ప్రాయం. పాకాన పడ్డ యౌవ్వనం. పైగా తోడులేని జీవితం. కాబట్టి రస రాజ్యాలనేలే వాడు' అలా ఆలోచిస్తూన్న కైలాష్ ఆలోచనలు గతంలోకెళ్ళాయి.

★ ★ ★

''అట్లతద్దోయ్.. ఆరట్లోయ్.. ముద్దపప్పోయ్.. మూడట్లోయ్.. నోమునోచే పిల్లల్లారా రారండోయ్. రారండోయ్!'' కోరస్‌గా ఒక్కసారిగా గోల వినబడడంతో మెలకువ వచ్చింది కైలాష్‌కి. కప్పుకున్న దుప్పటి తొలగించి చేతికందే కిటికీ తలుపులు తెరిచాడు. ఒక్కసారిగా ఒంటిని జివ్వుమనిపించింది లేలేత చలి. దసరా గడిచి వారం రోజులైంది. శరదృతువైనా చలి మొదలైంది. కృష్ణపక్షం కావడంతో తెల్లారుఝామున పిండారబోసినట్లుంది వెన్నెల. పున్నమి గడిచి మూడు రోజులే కావడంతో తెల్లారుఝామున అంత దేదీప్యమానంగా వెలిగిపోతూంది వెన్నెల. కిటికీకి కాస్త దూరంలో ఆ యింటి ఆవరణలోనున్న నందివర్ధనం చెట్టు విరబూసింది. అలా పూసిన చెట్టుని చూడాలంటే ఎంతో ఇష్టం కైలాష్‌కి. కానీ ఆ అందం పూర్తిగా ఆస్వాదించలేకపోయాడు. ఎందుకంటే ఆ పూలన్నీ వెన్నెల వెలుగులో కలిసిపోయాయి. వెన్నెల్లో తెల్లవారుఝాము అందాలు చూడాలనిపించింది. బట్టలు వేసుకుని వీధికొట్టు గదికి తాళం పెట్టి రోడ్డు మీదకొచ్చాడు. ఊరంతా వెన్నెల వానలో తడుస్తూ వుంది. చెట్ల సందుల్లోంచి వెన్నెల మరకలు ఆకుల నీడలతో కలగలిసి చెట్ల మొదళ్ళలో ముగ్గులు వేసినట్లున్నాది. అగ్రహారం కావడంతో ఆధునికత అప్పుడప్పుడే ప్రవేశిస్తూన్నా, శ్రోత్రీయులు ఎక్కువగానే వుండడంతో ~చుమించు అన్ని ఇళ్ళల్లోనూ అలికిడి వినబడు~ంది. కాకపోతే వీధి తలుపులింకా తెరుచుకోలేదు. చేతికున్న వాచీ చూసుకున్నాడు. వెన్నెల వెలుగులో నాలుగున్నర చూపిస్తోంది. అంతలో మళ్ళీ ఇందాకటి కలకలం దూరంగా, దీక్షితులుగారింటి సందులోంచి బయటికి వస్తూందా గుంపు. ఇంచుమించు పదిహేను ఇరవైమందిలా వున్నారు. ఎనిమిదేళ్ళ పిల్లల దగ్గర్నుంచి పరువాలు పొంగే పడుచువరకూ అన్ని వయసుల వారూ వున్నారా గుంపులో.

ఆరోజు అట్లతదియ. తండ్రి ఉద్యోగరీత్యా పట్నంలో వున్నా, తాతగారు ఇంకా ఆ వూర్లోనే వుండడంతో తనకీ సాంప్రదాయాలన్నీ తెలుసు. ఇప్పుడంటే డిగ్రీ చదువుతున్నాడు కాబట్టి వాళ్ళ మధ్యకి వెళ్ళడం బాగుండదని మానేసాడు గానీ, చిన్నప్పుడు అలాంటి గుంపుతోసహా ఉట్టికింద ముద్ద తిని వాళ్ళతో కలిసి ఆటలాడేవాడు. ఇంకా అగ్రహారం కాబట్టి ఈ సాంప్రదాయాలు వున్నాయి గానీ పట్నాల్లో ఇవేవీ? అనిపించింది. అంతలోనే ప్రత్యక్షంగా పాల్గోకపోయినా వాళ్ళు ఆడే ఆటల్ని చూడాలన్పించింది. అటువైపు అడుగులు సాగాయి. శాస్త్రులుగారి ఇల్లు దాటితే పెద్ద చాపాటి రాయి (రచ్చబండ) దాని పక్కనే పెద్దరావి చెట్టు. ఆ చెట్టుదాటి కుడివైపు తిరిగితే నాగావళి నది. ఆ నది నీటిలో నెలరాజు కురిపించే వెన్నెలలు ప్రతిఫలించి కరిగించిన వెండి ప్రవాహంలా భ్రమింపజేస్తోంది. మెల్లగా నడుస్తున్నాడు గడ్డిమీద. ఆ గడ్డి మీద రాత్రి కురిసిన మంచు అతడి పాదాలకున్న చెప్పుల్ని దాటి పాదాలను తడిపేస్తూ ఒణికిస్తున్నది. అప్పటికే ఆ కన్నెలగుంపు ఒకర్నొకరు ఆసరాగా చేసుకుని ఏటికి అడ్డంగా దిగి నడుస్తూ ఏరుదాటుతున్నారు ఆవలిగట్టునున్న సోమయాజులుగారి తోటలో ఆటలాడడానికి. నీరు ఎక్కువగా లేదుకానీ పిక్కలవరకూ వస్తుంది. బట్టలు తడిసిపోతాయేమోననే భయంతోను, అక్కడున్నవారంతా ఆడవారే కదాననే ధైర్యంతోను వారంతా నీటి ప్రవాహానికంటే ఇంకొంచెం మీదకే తమ బట్టల్ని ఎత్తిపట్టుకున్నారు. ఒక చేత్తో ఎత్తిన బట్టలు, మరొక చేతితో పక్కవాళ్ళని ఆసరాగా పట్టుకుని నడుస్తున్నారు. ప్రవాహపువడి వాళ్ళనడకని తడబడేటట్లు చేస్తోంది. దాంతో ఆనందం కలిసిన భయంతో అల్లరిగా వాళ్ళు పెడుతున్న కేకలు, నవ్వులు, కేరింతలు, కబుర్లు అన్నీ కలిసి ఆ ప్రవాహానికి పోటీగా నిలబడ్డాయి. కైలాష్ వారందరికంటే ముందుగానే మరో తోటలోకి చేరాడు.

కొద్దిక్షణాలలోనే ఆ నారీ సమూహం కూడా తోటలోకి ప్రవేశించి ఆటలు మొదలెట్టారు. ఆ ఆనందాన్ని, వారి సరదాల సందళ్ళని తనూ చూస్తూ ఆనందపు మత్తులో వున్నాడు కైలాష్ ఒక చెట్టుచాటున.

## చార్మింగ్ 'ఛార్మి'

**తమిళ అమ్మాయి ఛార్మి తెలుగులో నటించిన 'నీకే మనసిస్తాను' ఇటీవలే రిలీజ్ అయింది. ఈ సినిమా ఆశించినంత విజయం సాధించకపోయినా గ్లామరస్ స్టార్‌గా ఛార్మికి గుర్తింపు లభించిందనే చెప్పాలి. మరి కొత్త చాన్సుల మాటేమిటి? అంటే- నటించే సినిమాల సంఖ్య పెంచుకోవాలనే తాపత్రయం నాకు లేదు. మంచి పాత్రల్ని ఎన్నుకుని నటించి పేరు తెచ్చుకోవాలనుంది అంటోంది ఛార్మి.**






హఠాత్తుగా తన పైన బరువుగా ఏదో పడడంతో ఉలిక్కిపడి వాస్తవంలో కొచ్చాడు. తన ఒడిలో పల్లవి. జరిగిందేమిటో తెలియని స్థితి. అసంకల్పితంగా జరగడంతో ఆమెకి అయోమయంగానే వుంది. అతడెవరో అర్థంకాక, అసలెందుకున్నాడో, ఏం చెయ్యబోతాడోనని భయంతో అరవబోయింది. అప్పటికే తేరుకున్న కైలాష్ ఆమె ఉద్దేశ్యం గ్రహించాడు. ఆమె కేకలేస్తే తన పరువుపోతుంది. అందుకే ఆమెకా అవకాశం ఇవ్వకుండా, లేవబోతూన్న పల్లవి చేతిని ఒడిసిపట్టుకుని విసురుగా తనవైపు లాక్కున్నాడు. అంతే వేగంతో తన చేత్తో ఆమె నోరు గట్టిగా మూసాడు. తను చేసిన ఆ పనిని ఆమె అపార్థం చేసుకోకుండా వుండేందుకు వెన్వెంటనే-

''పల్లవీ! భయపడకు. నేను కైలాష్‌ని. ఈ ప్రకృతిలో, ఈ సమయంలో మీ ఆటలు చూసి ఆనందించాలని వచ్చాను. నువ్వు దాక్కోవడానికి వచ్చి చూసుకోకుండా నా ఒళ్ళో పడ్డావు. మరేం భయం లేదు. కేకలెయ్యకు'' అన్నాడు ఆమె నోటి మీంచి తన చేతిని తీస్తూ. ఆ భంగిమలో వున్నామెను అప్పుడు గమనించాడు. భయం తగ్గినా బెదురు కళ్ళతో అతడివైపే చూస్తోంది. అతడి చేతిలో ఆమె వెల్లకిలా వుండడంతో చేతిలో నిలబెట్టిన వీణలా వుంది. ఆమె కళ్ళలో నెలరాజు తన వెలుగుల్ని ప్రతిఫలింపజేస్తున్నాడు. ఎర్రని పెదవులు అరవిరిసిన గులాబి మొగ్గల్లా వున్నాయి. చెదిరిన పైట ఉండవలసిన చోట లేదు. దాంతో ఆయాసం, భయం కలగలిపిన భావంతో రైకలో ఇమడలేక, బయటపడలేక అల్లల్లాడే ఎత్తైన అందాలు. ఊర్పుకీ, నిట్టూర్పుకీ క్రిందకీ మీదకీ కదులుతూ అవి అతడి చేతిమణికట్టు క్రింద వుండిపోవడంతో అతడి శరీరాన్ని గిలిగింతలు పెడుతున్నాయి. ఆ వెచ్చదనం, ప్రకృతిలోని శీతలత్వం ఒకదానితో ఒకటి పెనవేసుకున్న క్షణాలవి. ఆమె రైకకి నీవీబంధానికీ మధ్య జానెడు అంతరం. సన్నని, నున్నని, తెల్లని జవ్వని మేనిసోయగం.

ఆమధ్య దూరంలోనే వుందా సృష్టిలోని అందమంతా అన్పించింది. అసంకల్పితంగా ఆ ప్రదేశంలో అతడి చేతి వేళ్ళని సున్నితంగా సారించాడు. చేతిని మాత్రం కదపకుండానే. పట్టును తాకిన అనుభూతి అతడిది. వీణ తీగల్ని మీటుతున్నట్లున్న తాకిడికి ఆమె మేనిలో కలిగే గిలిగింతల్ని తాళలేక ఒణికిపోతూ ఆమె ఆలంబన కోసం అతడి మెడ చుట్టూ ఆమె చేతిని అల్లుకుంది. మౌనం, ఏకాంతం, ప్రకృతి సహకారం ఆ జంట హృదిలో తాపం, మోహం, విరబూసినవారి యౌవ్వనానికి ఉద్దీపనం కలిగించింది. ఏమైతేకానీ అన్పించే క్షణాలవి. తెలియని తెగింపు ఇరువురిలో. ఆమె మోముకి, అతడి ముఖానికి ఒకరి శ్వాస ఒకరికి తాకేంత దూరం. కైలాష్ మదిలో చిలిపి ఆలోచన. అంతలోనే ఆచరించమని ప్రేరణ. దాంతో ఒక్కసారిగా వంగి అతడి పెదవులు ఆమె పెదవులపై ఆనించాడు. ఆ నాలుగు పెదవులూ ఏ భాషలో ఏ బాసలు చేసుకున్నాయో! వాటికితోడు అరమోడ్పులైన ఆ నాలుగు కళ్ళూ ఏ వూసులాడుకున్నాయో! ''పెదవులేనా? మరి మా సంగతో..'' అని ఆ చెక్కిళ్ళు అడిగాయేమో! వాటినీ సంతృప్తిపరచడంతో గులాబి రంగులోకి మారాయి. తెల తెలవారే వెలుగులో ఆ రంగులు గోచరాగోచరంగా వున్నాయి. అంతలోనే ఇద్దర్లోనే ఒకేసారి వివేకం మేల్కొందేమో! ఒకదాని కొకటి పెనవేసుకున్న కొమ్మలు చిరుగాలికి విడవడినట్లు విడివడ్డారిద్దరూ. తన స్థితి తెలుసుకున్నామె అలంకరణని సరిచేసుకుంది.

ఆమె నోటి నుంచి ''ఛీ..'' అనే శబ్దం వినిపించింది. దాంతో ఆమె తననేమైనా అంటుందేమోనని గుబులు పట్టుకుంది. ఆ స్థితిలో అతడుండగానే ఆమె వెళ్ళిపోయింది.

★ ★ ★



## నచ్చితేనే నటిస్తా

పెళ్లిచేసుకుని ఇద్దరు పిల్లలకి తల్లయిన జూహీ చావ్లా సినిమాలకి పూర్తిగా గుడ్‌బై చెప్పలేదింకా. కాస్త కాస్త గ్యాప్ తీసుకుంటూ సినిమాల్లో నటిస్తూనే వుంది. చాలా కాలం తర్వాత మళ్లీ ఈమధ్య రెండు సినిమాల్లో నటించడానికి ఒప్పుకుంది జూహీ చావ్లా. ఇటు సినిమాలతో పాటు అటు టీవీలోనూ కనిపించేందుకు ఇష్టపడుతున్న జూహీ- ఎడాపెడా సినిమాలు అంగీకరించాల్సిన అవసరం నాకిప్పుడు లేదు కదండీ, అందుకనే ఎంతో చూజీగా వుంటున్నాను అని చెబుతోంది.

ఇంటికొచ్చాడేకానీ గుండెలో అదురు తగ్గలేదు. ఉద్వేగం, ఆనందం, ఉత్సాహం, తీయని తొలి అనుభవపు జ్ఞాపకం, అన్నింటినీ మించి భయం అతడ్ని ఉక్కిరిబిక్కిరి చేసాయి.

పల్లవంటే మొదట్నుంచీ భయమే కైలాష్‌కి. కారణం, ఆమె తనకంటే ఒక క్లాసు చిన్నదైనా తన కంటే చాలా తెలివైనది. ఇద్దరి తాతలదీ ఒకే వూరు కావడంతోను, ఇద్దరు తండ్రులూ విజయనగరం లోనే ఉద్యోగం చేయడంతోను ఒకే వీధిలో వుంటు న్నారు. చదువులో, తెలివితేటల్లో ఆమె తనకంటే చాలా ముందుండడంతో గిల్టీగా ఫీల్ అవుతాడు కైలాష్. ఆమెను మించాలని ఎన్నోసార్లు ప్రయత్నిం చినా సఫలీకృతుడు కాలేదు.

దసరాకి తాతగారింటికొచ్చారు ఇద్దరూ. అట్లతద్దె నోముకి ఉండిపొమ్మంటే ఆమె వుండిపో యింది. కైలాష్ మాత్రం కాలేజీకి శలవులు ఇంకా వుండడంతో వుండిపోయాడు.

రెండు, మూడు రోజులు పోయాక అతడి భయం తగ్గి కుదుటపడ్డాడు. ఇది జరిగిన కొన్నా ళ్ళకి కైలాష్ వాళ్ళ నాన్నకి అమలాపురం ట్రాన్స్‌ఫర్ అవడంతో దూరమైపోయారు.

కైలాష్ ఆమెకి దూరమైనా ఆమె విషయాలు ఎప్పటికప్పుడు తెలుస్తూనే వున్నాయి. పీజీ చేసి, బీయీడీ చేసిన ఆమె ఉద్యోగం చేస్తానంటే ఒప్పు కోక పెళ్ళిచేసారు తల్లిదండ్రులు.

ముక్కుసూటిగా వుండడం, తను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడివుండడం, అన్యాయం క్రమ శిక్షణారాహిత్యం లాంటివి ఎదిరించడంలో రాజీప డని తత్వం. ముఖ్యంగా క్రమశిక్షణ మొదట్నుంచి ఆమె సొంతం. అలాటి ఆమెకి-.

క్రమశిక్షణా రాహిత్యం, నిర్లక్ష్యం, జులాయి తనం, పురుషాహంకారం కల్గినవాడు భర్తగా లభిం చాడు. దాంతో సహజంగానే ఆమె అతడ్ని వ్యతిరే కించింది. మంచి మార్గాన పెట్టడానికి ప్రయత్నిం చింది. కానీ అతడి ధోరణి మారలేదు. ఫలితంగా ఇద్దరూ విడిపోయారు. పిల్లల్లేరు. ఆమె బాధపడ లేదు. మరో పెళ్ళి ప్రయత్నమూ చేయలేదు. ఉద్యోగ ప్రయత్నం చేసింది. తెలివైన వారికి ఉద్యోగం రావడంలో వింతేం లేదు. రెసిడెన్షియల్ స్కూల్‌లో ఉద్యోగం, కాక పోతే ఉన్న వూరికి నాలుగైదు



జిల్లాలు దాటి నిత్యం పిల్లల మధ్య జీవనం కావడంతో, ఆమెకిచ్చిన క్వార్టర్‌లో జీవి తంలోని చేదుని మరిచిపోయి జీవిస్తోంది.

జీవితంలో ఎన్నో మార్పులు వచ్చినా, తొలి అనుభవాలు, అనుభూతులు వెంటాడతాయేమో! అందుకే చాలా సంవత్సరాల తర్వాత ఆమె కనబడడంతో ఆనం దంతో మనసు ఉరకలు వేస్తోంది. తనకీరోజు ఊరిలో అంత అవసరమైన పని లేకపోతే ఆమెతో ఈరోజు ఎంత ఎంజాయ్ చేసేవాడు? అదేంటో ఇలాంటి అవకాశాలు వచ్చేటప్పుడే ఇలా తప్పించుకోలేని పనులు తగులుతాయి.

సర్లే రేపుసాయంత్రం వెళతాను కదా! ఏవైపు నుంచి చూసినా తనకి అన్నీ అనుకూలమైన పరిస్థి తులే కాబట్టి రేపటి గురించి తియ్యని కలలు గంటూ గడిపాడు.

★ ★ ★

భౌతికంగా భూమిమీద నడుస్తున్నాడన్న మాటే గాని మానసికంగా ఊహల్లో తేలుతున్నాడు కైలాష్.

ఎప్పుడెప్పుడా? అని ఎదురుచూసిన క్షణాలు అతి చేరువలో వున్నాయి. పూలచెండులాంటి పల్లవి తన సొంతం కాబోతూంది. అబ్బ! ఎంత చనువుగా వుంది? ఎంత సన్నిహితంగా మెలిగింది? మధ్యాహ్నం లంచ్ బ్రేక్‌లో తనను బయటకు వెళ తానన్నా కదలనివ్వకుండా ఇన్‌స్టిట్యూట్‌లోనే కూర్చోబెట్టింది. తనకి కూడా కలిపి పెద్ద బాక్స్ నిండా టిఫిన్ తీసుకొచ్చింది. వాటితోబాటు స్వీట్స్, రెండు రకాల పళ్ళు తెచ్చి కొసరి కొసరి తినిపించి అభిమానం ఎక్కువైనా తట్టుకోవడం కష్టమేనన్పించింది. చిన్ననాటి సంగతులు తమ అగ్రహారపు జ్ఞాపకాలు, చిలిపి తగవులు, అల్లర్లు అన్నీ గుర్తుచేసి నవ్వించింది. ఒక్క ఆ సంఘటన మాత్రం గుర్తుచేయలేదని గుర్తించాడు. సిగ్గుకదా! అనిపించింది. సంధ్యాసమయంలో అరవిరిసిన మల్లియలా ఆమె నవ్వుతూంటే ముగ్ధుడే అయ్యాడు కైలాష్.

అతడి ఆలోచనల్ని భగ్నం చేస్తూ జేబులోని సెల్‌ఫోన్ మోగింది. ఆన్ చేసాడు. తన భార్య వాసంతి. రోడ్డు కూడలిలో వున్న సర్కిల్‌లాన్‌లో కెళ్ళి మాట్లాడడం మొదలెట్టాడు. పలకరింపులు, సంగతులు అయ్యాక అంది.

''ఎక్కడపడితే అక్కడ ఏదో ఒకటి తిని ఆరోగ్యం పాడుచేసుకోకండి. చిరుతిళ్ళు తింటే ఆ క్షణానికి రుచిగానే వుంటాయి. కాని ఆరోగ్యం పాడౌతుంది. వేళకి ఏదైనా మంచి హోటల్‌కెళ్ళి

## మరో ఛాన్స్

**బొంబాయి భామ గుర్లిన్ చోప్రా తొలిసారిగా తెలుగులో 'ఆయుధం' చిత్రంలో హీరోయిన్ చాన్స్ వచ్చింది. కానీ ఆ సినిమా ఆశించినంత విజయం సాధించకపోవడంతో కెరీర్‌కి ఆదిలోనే నిరాశ ఎదురైంది. అయితే ఆమె అదృష్టం బాగుండి ఇప్పుడు మరో చాన్స్ లభించింది. మాదాల రంగా రావు కొడుకు మాదాల రవి హీరోగా నటిస్తోన్న 'నేను సైతం..' చిత్రంలో గుర్లిన్ చోప్రా నటిస్తోంది. ఈ సినిమా అయినా ఆమెకి కలిసొస్తుందేమో చూడాలి.**


భోజనం చెయ్యండి'' సలహా ఇచ్చింది. ఫోన్ ఆఫ్ చేసాక అన్పించింది కైలాష్‌కి.

'పిచ్చిది. ఎప్పుడూ తన ధ్యాసే. అన్నీ దగ్గరుండి స్వయంగా అమర్చితే గానీ తృప్తి వుండదామెకి. చిలిపితనం, తెలివితేటలు, అందం, ఒద్దిక అన్నీ వున్న ఆమెకు తనంటే ఎనలేని అనురాగం. అన్ని మాటలెందుకు? ఆమెకు తనే లోకం. ఒక్క క్షణం తనని విడిచి వుండలేదు. ఇలాటి ఇల్లాల్ని ఇంట్లో పెట్టుకుని, తనేంటి ఇంత చీప్‌గా దిగజారుతున్నాడు' అన్పించింది కైలాష్‌కి.

అంతలోనే పల్లవి గుర్తొచ్చింది. 'అసలామెలో ఏం చూసి తను అన్ని ఊహలు ఊహించేసుకుంటున్నాడు. ఎప్పుడో చిన్నతనంలో అనుకోకుండా జరిగిన చిన్న సంఘటన. ఆ తర్వాత ఆమెగాని, తనుగాని ఆ భావంతో ఎప్పుడూ లేరే! నిన్నట్నుంచి ఇందాకటివరకూ జరిగిన సంఘటనల్లో కూడా ఆమె ప్రవర్తనలో స్నేహపరిమళాలే అందించిందిగానీ, అల్లరిపెట్టేలా ప్రవర్తించలేదే! అదీకాక తనెక్కడ, ఆమెక్కడ నాలుగైదు జిల్లాల దూరంలో అదీకాక ఒడిదుడుకులు అధిగమించి ప్రశాంతంగా గడుపుతున్న జీవితం. ఆమె ప్రశాంతం తను భగ్నం చేసే అధికారం తనకెక్కడిది..' నాణానికి రెండో వైపునుంచి ఆలోచించడం మొదలెట్టాడు.

''హలో కైలాష్! ఏంటా పరాకు? ఇదే మా యిల్లు'' గుమ్మంలో నిల్చుని తన రాకకోసం ఎదురుచూస్తున్న పల్లవి పలకరింపు.

ఆలోచనలు కట్టిపెట్టి ఆమె ఇంటిలోకి ప్రవేశించాడు. వాకిట్లో వేసిన సన్నజాజి పందిరి క్రింద నుంచి వెళుతూంటే ఆ తీగనిండా అరవిరిసిన సన్నజాజులు గుప్పుమన్నాయి. గుమ్మంలో కాలుమోపగానే చందన ధూప సుగంధం ఆహ్వానం పలికింది. గోడకి తాపడం చేసిన రామకృష్ణ పరమహంస పటం క్రింద వెలిగించిన అగరువత్తుల నుంచి వస్తోందా వాసన. ధ్యానముద్రలో కూర్చున్న ఆ ఫొటోలోని ఆ యోగిపుంగవుడి రూపం సజీవకళ ఉట్టిపడుతోంది. యోగులు, మహర్షులు, ప్రకృతి దృశ్యాల చిత్రపటాలతో అందంగా అలంకరించబడిన హాల్. అల్మారాలో ఒద్దికగా అమర్చిన స్పీకర్ లోంచి మంద్రంగా విన్పిస్తోన్న యం.ఎస్.సుబ్బలక్ష్మి కంఠంలోంచి జాలువారే కీర్తనలు. ఒక మూలగా రాక్‌నిండా ఒక పద్ధతిలో పేర్చబడిన పుస్తకాలు. యోగా, ధ్యానం, తత్త్వం, జ్ఞానం ఈ విషయాల గురించి రామకృష్ణ పరమహంస, మహర్షి పరమానంద, వివేకానంద, విరజానంద, యోగానందభారతి, ఇంకా అనేక యోగీంద్రులు రాసిన పుస్తకాలు. ఇల్లంతా ఎక్కడికక్కడ ప్రతి అణువులోనూ కళాత్మకత, క్రమశిక్షణ, శాంతి సందేశం, నిర్మల సౌందర్యం ఉట్టిపడుతున్నాయి.




ఇల్లంతా దగ్గరుండి స్వయంగా చూపించింది. ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేసుకున్న ధ్యానమందిరం అన్నింటికన్నా ఎక్కువగా అతడ్నాకర్షించింది. ఎలాటి స్థితిలో వున్నవాడైనా, మనసులోవున్న వికారాలన్నీ తొలగిపోయి పవిత్రుడై విశ్రాంతి పొందగలడనడంలో సందేహం ఇసుమంతైనా లేదు.

ఇందాకటి ఆప్యాయతలో ఏమాత్రం తేడాలేదు. స్నేహంగా మెలగడంలో కూడా ఏమీ తేడాలేదు. దగ్గర దగ్గరగానే మెలిగింది. అతిథిగా గౌరవించింది. అందరి హృదయాలలోనూ సౌందర్యాన్నే చూడగలిగే ఆ చనువు అందరికీ సాధ్యం కాదు. ఒక్క యోగసాధకులకే తప్ప.

అప్పుడు చూసాడామె వైపు. జనావాసానికి అతీతంగా, కాలుష్యానికి దూరంగా కొండకోనల మధ్యలో నిండుగా, నిశ్చలంగా వున్న తటాకంలా వుంది ఆమె ముఖారవిందం. అంత గోప్యంగా వున్న సరోవరంలో కలకలం రేగడం జరగనే జరగదు, తనలాటివాడు కావాలని కదిపితే తప్ప. కానీ ఆ నిశ్చలతని చూసిన వాడెవడూ ఆ పనిచెయ్యలేడు గాక చెయ్యలేడు. స్థిమితంగా ఆ స్నేహమయి నుంచి సెలవు తీసుకున్నాడు కైలాష్.

☆

## పబ్లిసిటీ అవసరంలేదు

**చాలామంది సినిమా తారలు గాసిప్స్ ద్వారా కూడా వచ్చే పబ్లిసిటీని కెరీర్‌కి ఉపయోగించుకుందామని చూస్తుంటారు. కానీ నేను అలాంటి చీప్ పబ్లిసిటీని కోరుకోను అంటోంది ఆర్తీ ఛాబ్రియా. అలాంటి పుకార్ల ద్వారా పాపులారిటీ సంపాదించుకునేకంటే- నటనా సామర్థ్యం ద్వారానే నేనేంటో నిరూపించుకుంటాను- అని ఢంకా భజాయించి చెబుతోంది ఆర్తీ.**

